
**చలికాలపు** పగలు బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని నెమ్మదిగా ఊరంతా విహరిస్తూంది. పదిన్నరైనా చలి తీవ్రత తగ్గడంలేదు. ఎండ పొడన్నది కనిపించడం లేదు.

ఆరో తరగతి క్లాస్ రూమ్. సూది పడినా వినిపించేంత నిశ్శబ్దం గదంతా నిండిపోయింది. టీచర్ నోట్లోంచి వచ్చే అమృతధారని పొల్లైనా పోకుండా మనస్సనే దోసిట్లో పట్టేసి తమలో నిక్షేపించేసుకుందామన్న దీక్ష ప్రతి విద్యార్థిలోనూ కనిపిస్తూంది. వాళ్ళని చూస్తుంటే శార్వరి హృదయం మైమర్చిపోతూంది.

'చెట్టు ముందా, విత్తు ముందా?' అనే సమస్య లాంటిది టీచర్ వృత్తి. టీచర్ బాగా చెప్తే పిల్లలు బుద్ధిగా వింటారు. పిల్లలు బుద్ధిగా ఉంటే టీచర్‌కు ఇంకా బాగా చెప్పాలనిపిస్తుంది. ఈ రెంటి

# న్యాయమూర్తులు

—ఎస్. శ్రీదేవి



కలయిక చాలా అరుదుగా జరుగుతుంది. అలాంటప్పుడే టీచర్ ప్రతిభ బయటపడేది.

"అబ్బా!" నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ వచ్చిందా కేక.

శార్వరి చేతిలో ఉన్న పుస్తకం టపీమని జారి పడింది. విద్యార్థులతో కలి "సి ఆమె చేస్తున్న తపస్సు చెదిరిపోయింది. పిల్లల్లో కూడా కలకలం చెలరేసాగింది.

ఆ కేక పక్క గదిలోంచి వచ్చింది. క్లా "సు టీచర్ రాలేదు కాబోలు. పిల్లలంతా గోల గోలగా అల్లరి చేస్తున్నారు. ఈ అల్లరికీ వాటికీ శార్వరి అలవాటు పడిపోయింది. కానీ, ఆ కేక? వాళ్ళుగానీ కొట్టుకుంటున్నారా? గబగబ బెత్తం తీసుకుని వెళ్ళింది.

తన గది దాటి మలుపు తిరగబోతున్నదల్లా నిశ్చేష్టురాలై నిలబడిపోయింది. ప్రణీత్ అనే పిల్లవాడు మరో ఇద్దరు పిల్లల్ని జుత్తు చెరో చేత్తోటీ పట్టుకుని గోడకే "సి బాదుతున్నాడు. ఆ బాధితుల్లో ఒకడిది ఇందాకటి కేక.

ప్రణీత్ చదువుతున్నది మూడో క్లాసే అయినా, పదేళ్ళ పిల్లాడిలా ఉంటాడు. తక్కిన పిల్లలిద్దరూ అర్భకంగా ఉన్నారు. వాళ్ళలో ఒకడి బట్టలు ముట్టుకుంటే చిరిగిపోయేలా ఉన్నాయి. ప్రణీత్ పిడికిట్లో గిజగిజ కొట్టుకుంటున్నారు వీళ్ళిద్దరూ. మిగిలిన పిల్లలంతా చుట్టూ మూగి తమాషా చూస్తున్నారు. తమ తమ అనుభూతుల్ని కేకల ద్వారా వ్యక్తం చేస్తున్నారు.

శార్వరిని చూడగానే అంతా గప్‌చుప్! ఒక్కసారి అంతా సద్దు మణిగేసరికి ఆమె కూడా ఈ లోకంలో పడింది.

"అరేయ్, ప్రణీత్! ఏమి టా పని?" వెనుక నుంచి వెళ్ళి, వీపు మీద రెండు చరిచింది. అప్పుడు తల తిప్పాడతడు.

తెల్లటి ముఖం ఎర్రగా చెక్కు తీ "సిన కందగడ్డలా ఉంది. కళ్ళలో ఎర్ర జీర! ఉక్రోషంతో వణకుతున్న పెదవులు! కోపాన్ని సూచిస్తూ బలంగా కదులుతున్న దౌడ ఎముక! సంఘర్షణకి గుర్తుగా నుదుటిమీది చెమట! వీటన్నిటినీ ఒక్క చూపులోనే గమనించింది శార్వరి.

టీచర్నింత సామీప్యంలో చూడగానే ప్రణీత్ ముందు తడబడ్డాడు. అంతలోనే ఉక్రోషం చెలియలికట్ట దాటిన కెరటంలా విరుచుకుపడి అతణ్ణి ముంచెత్తింది.

"టీచర్...వీడు... ఈ బధ్మాష్ పెన్ను తెచ్చుకోకపోతే నా స్పేర్ పెన్ వీడి కిప్పించింది మా టీచర్. తరువాత నాకు జ్వరమొచ్చి ఈ వేళ్టిదాకా స్కూలుకి రాలేదు. ఈ వేళ నా పెన్నేదని అడిగితే పోయిందన్నాడు. పోతే పోనీలే. నా దగ్గిర మాత్రం పోదా అని ఊరుకున్నాను. కానీ, టీచర్, దాన్ని పావలాకి అమ్మే "సి వీళ్ళిద్దరూ వేరు సెనక్కాయలు కొనుక్కుతిన్నారు." చివరి మాట లంటూ వాళ్ళిద్దరి తలల్ని గోడకే "సి మరోమాటు కొట్టాడు.

వాడి భావం శార్వరికి అర్థమైంది. కానీ తనేం చెయ్యగలదు? ఆ పిల్లలిద్దరూ చే "సింది తప్పే! అందుకుగాను ఓ రెండు దెబ్బలు వెయ్యగలదు. అంతేగానీ, వాళ్ళ మనసుల్లో వేళ్ళు నాటుకుపోయిన అవినీతి భావాన్ని పెకలించలేదు కదా!

ఇద్దర్నీ చెరో రెండు దెబ్బలూ వే "సి, "ఇంకెప్పుడైనా ఇలాంటి పని చేశారంటే టి. "సి. చేతిలో పెట్టి పంపిస్తా నంతే!" అని బెదిరించింది. వాళ్ళిద్దరూ ఏమీ మాట్లాడలేదు. అటు ప్రణీత్ చేతా, ఇటు టీచర్ చేతా కూడా దెబ్బలు తిన్నందుకు ఉక్రోషం, ప్రతిగా ఏమీ చెయ్యలేని నిస్సహాయత వాళ్ళ ముఖాల్లో ద్యోతకమయిందే గాని, అపరాధ భావం లేదు.

"పోనీలే, ప్రణీత్! రూపాయి చే సే పెన్నేగా!" అంటూ ప్రణీత్‌కి చెప్పబోయింది. 'టీచర్‌కి చెప్పాలిగానీ, నీ అంతట నువ్వు వాయించెయ్యటమేనా?" అన్న మాటలు గొంతు దాటి బయటికి రాలేదు, తను ఉన్న పరి "స్థితి తల్చుకోగానే.

ప్రణీత్ తల బలంగా విదిల్చాడు. "దానిమీద పాతిక రూపాయలు బలాదూర్. టీచర్! వాడు పారేశానంటే నేను అడిగానా? అబద్ధం ఎందుకు చెప్పాలి? తనది కాని వస్తువుని ఎందుకు అమ్ముకోవాలి?" ఈ సంఘటనతో ఆ పిల్లవాడు బాగా హర్టైనట్టున్నాడు. వాడి కళ్ళలో తడి మెరుస్తూంది.

అప్పుడు చూ "సింది శార్వరి, వాడిలో జలప్రవాహంలా పరుగుతీస్తున్న ఓ శక్తి తరంగాన్ని... అది న్యాయ విచక్షణ. బంగారం మధ్యనే వజ్రం రాణించినట్టు ప్రోత్సాహం ఉంటేనే అది ఉత్తేజపడుతుంది; లేకపోతే అణిగిపోతుంది.

ఓదార్పుగా ప్రణీత్ తల నిమిరి అక్కణ్ణుంచి కదిలింది శార్వరి.

"మా నాన్నకి జొరమొచ్చి కూలికెళ్ళలేదు. ఆ రోజూ, ఆ ముందు రోజూ కూడా మేమెవ్వరం బువ్వ తినలేదు. వీడే నా కా ఉపాయం చెప్పాడు. ముందు అరటిపళ్ళు కొనుక్కుందామనుకున్నాం. కానీ పావలాకి వళ్ళెమొస్తాయని పల్లీలు కొనుక్కున్నాం. అయినా, ప్రణీత్‌కి బోలెడు రూపాయిలూ, పెన్నులూ ఉన్నాయిగా! ఓ పెన్ను నేను అమ్మితే తప్పా?"

తిరిగి తన క్లాసులో అడుగు పెడుతుంటే వినిపించా యా మాటలు. కూలివాడి కొడుకు... ప్రైవేట్ స్కూల్.... ఇంగ్లిష్ మీడియంలో చదువు.... నెలకి ఇరవై రూపాయల ఫీజు....కడుపు నింపుకోవడం కోసం దొంగతనం...దొంగతనం చే "సినందుకు తన్నులు....ఈ వూసల దండ ఎంతదాకా వెళ్తుందో తెలీలే దామెకి.

* * *

జీవితంలో ఉన్నత శిఖరాల నధిరోహించాలని ప్రతి వ్యక్తికీ ఉంటుంది. అది సహజమే! తీరా శిఖరారోహణ చేశాక చూసుకుని అక్కడ తనొక్కడే నిలబడ్డాడని గ్రహించాడంటే, ఆ వ్యక్తికి తనున్న స్థానంపట్ల కుతూహలమే పోతుంది. మళ్ళీ వెనక్కొచ్చెయ్యా లనుకుంటాడు. జీవితం కాబట్టి అది సాధ్యపడదు.

'ఒకే ఒక్కసారి నా జీవితాన్ని సరిదిద్దుకునే అవకాశం దొరికితే ఎంతో అందంగా మలుచుకునే దాన్ని' అనుకుంది వీణ. వినోద్ చే "సిన ఆఫర్ గుర్తుకు తెచ్చుకుంటూ కిటికీ దగ్గిర కెళ్ళి నిలబడింది. చీకటి వానలా కురుస్తూంది. నిశ్శబ్దం గాలిలో కలి "సి పయనిస్తూంది. అవి తన మనస్సులో పేరుకుపోయిన అసంతృప్తిలాగానూ, తనున్న ఒంటరి జీవితంలాగానూ అనిపిస్తున్నాయి. వినోద్‌తో వెళ్ళిపోతే ఆ రెంటిమీదా జయం పొందవచ్చు... కానీ....ఇన్నేళ్ళ తరువాత అదెలా సాధ్యం? ఆమె మనస్సు రెపరెపలాడుతూంది.


తన ముందున్న మార్గాలు అతి తక్కువని ఆమెకి తెలును. వాటిలో ఏది ఎన్నుకోవాలి? ఈ ప్రశ్న చాలా సంఘర్షణని సృష్టిస్తూంది.

ఇప్పటిలాగే ఈ ఒంటరితనాన్ని భరించడం....అది ఇంపాజిబుల్....ఈ పరి "స్థితి ఇలాగే కొనసాగితే తనకి పిచ్చి పట్టడం ఖాయం.

రెండవ మార్గం తనకు నచ్చినవాడిని పెళ్ళి చేసుకోవడం... ఆ ఆలోచనే వీణకి నవ్వు తెప్పించింది. ఎందుకో మరి? కొంచెం నిదానంగా ఆలోచించి ఉంటే ఆ పనే సవ్యమైనదిగా అనిపించేదేమో! కానీ, వినోద్ ఆహ్వానం ప్రలోభపెడుతూంది. మనస్సు మీద పన్నీటి జల్లు కురి "సినట్టు, పండువెన్నెల్లో పడుకుని బొండుమల్లెల నాస్వాదించినట్టు అనిపిస్తున్నా యామెకి వినోద్‌తో కలి "సి గడిపిన జీవితపు జ్ఞాపకాలు.

రాజేశ్వరత్తయ్య ఇదివరకులా తనని ఆదరిస్తుందా? పాప తనని గుర్తు పట్టి చేరువవుతుందా? శార్వరి తనని మనఃస్ఫూర్తిగా ఆహ్వానించి మళ్ళీ తన పాపని తన కప్పగిస్తుందా? రకరకాల ప్రశ్నలు తుదీ మొదలూ లేకుండా పుట్టుకొస్తున్నాయి.

బొమ్మలాటలా జరిగిన తన పెళ్ళి.... పెద్ద పెద్ద చదువులు చదువుకోవాలనే తన ఉబలాటం... ఆడపిల్ల కంత చదువెందుకనే ఇంటి వాతావరణం....పాప పుట్టడం... డిగ్రీ పాసయ్యా



క పంతం పట్టి పి. జి. లో చేరడం....వినోద్ తనతో తెగతెంపులు చేసుకోవడం.... ఏక్సిడెం ట్‌లో తన తల్లితండ్రులు పోవడం... సీక్వెన్స్ గా అన్నీ కళ్ళ ముందు కదులుతున్నాయి. ఈ కటువైన అనుభవాలన్నిటికీ విరుద్ధంగా సున్నిత మైన భావాలేవో ఆమె హృదయ కుహరంలో జనించి, బ్రద్దలైన బ్రహ్మాండంలా అంతటా వెద జల్లబడుతున్నాయి.

శ్రీకాకుళం జిల్లాలోని ఆ పల్లెటూరు. తమ ఇల్లు. ఒంటి నిండా నగలతో ఇల్లంతా తిరిగిన తన రూపం. పెరట్లోని పొగడచెట్టు. ఆ చెట్టు క్రింద కూర్చుని తనూ. వినోద్ చెప్పుకున్న కబుర్లు—ఇవ న్నీ గుర్తుకొస్తున్నాయి. ఆ జీవితాన్ని మళ్ళీ తను అందుకోగలదా? ఆరాటంగా అనుకుంది.

చలికాలపు సాయంత్రం చీకటి ముసుగులోంచి లోకాన్ని వీక్షిస్తూంది. పక్షుల కిలకిలారావంతో వాతా వరణమంతా హోరెత్తిపోతూంది. గడ్డిపోచ నొకదా నిని తీసుకుని మునివంట చీలుస్తూ, తల వంచు కుని కూర్చుంది శార్వరి. తన చూపులు వినోద్ చూపులతో కలవకుండా జాగ్రత్త పడుతూంది.

వినోద్ అసహనంగా కదిలాడు. తన ఎదుట ఉన్న వ్యక్తిని పూర్తిగా అలక్ష్యం చే ిసి గడ్డిపోచల్ని చీల్చి చెండాడుతున్న శార్వరిని నిస్సహాయంగా చూశాడు. నిముషాలు గడిచిపోతున్నాయి. గంట లుగా మారుతున్నాయి. ఇలా ఎంత సేపు? తనంతట తను ముందంజ వెయ్యాల్సిందేగానీ, ఆమె అవకాశమేమీ ఇవ్వదని గ్రహించాడు. ఆ మంకుతనానికి కోపం కూడా వచ్చింది. అతి కష్టంమీద తమాయించుకున్నాడు.

"నిన్నిక్కడికి రమ్మన్నది గడ్డి తినమని కాదు." ఆమె చేతిలోని గడ్డిపోచ లాగి పారేస్తూ కొంచెం హాస్యధోరణిలో సంభాషణ మొదలు పెట్టబోయా డు.

"కానీ: మీరు చేస్తున్నదదే!" చాలా తాపీగా అంది శార్వరి. తన మాటల్లో ఆ ఎఫెక్టు తేవడానికి ఆమె చాలా ప్రయత్నించవల ిసి వచ్చింది.

వినోద్ ఆ వ్యంగ్యానికి తబ్బిబ్బయ్యాడు. తేరుకో వడానికి కొంత సమయం పట్టింది. కూర్చున్న చోటులోంచి లేచి రెండు మూ డుసార్లు పచార్లు చే ిసి మళ్ళీ వచ్చి కూర్చున్నాడు. శార్వరి అతణ్ణి కన్నెత్తి కూడా చూడలేదు.

"నీ అంతట నువ్వు ఏవేవో ఊహించేసుకుని నిర్ణయాలు తీసుకోవడం కాదు. అవతలివాళ్ళు చెప్పేది కూడా విని అర్థం చేసుకోవడం నేర్చుకో వాలి." మృదువుగా అన్నాడు.

శార్వరి నిరసనగా అతణ్ణి చూ ిసింది. "ఏమి టండీ మీరు చెప్పేది? భార్య పోయినవాణ్ణి చేసుకో వచ్చుగానీ, భార్య బ్రతికుండీ రెండో పెళ్ళికి ిసిద్ధ మైనవాణ్ణి చేసుకోకూడదంటా రిందుకే. ఎంతైనా మీరూ, ఆవిడా ఒకటే! ఆమె నాకంటే చదువుకు న్నదీ. అందమైనదీ. ఆ ిపరురాలూను. నాకే ముంది? మీరు పొమ్మన్నా పోయే చోటే లేదు. ఆమె కావాలనుకుంటారు గానీ, మీకు నేనెందుకు? మీ ఇల్లు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు నన్ను తీసుకొచ్చా రు. అన్నీ సవ్యపరిచాను. నా అవసరం తీరిపో యింది. మీ మధ్య నుంచి నాకూ వెళ్ళిపోవాలనే ఉందిగానీ, ఎక్కడి కెళ్ళమంటారో మీరే చెప్పండి. నా కో పుట్టిల్లంటూ లేదు...." ఆమె వాక్ప్రవాహం అనర్గళంగా సాగిపోయింది.

వినోద్ రెండు చేతులతో తల పట్టుకున్నాడు. ఆమె అర్థం చేసుకుని తనకి సహకరిస్తుందన్న గాఢ నమ్మకంతో కదా వీణని ముందువెనుక లాడ కుండా తనతో తీసుకొచ్చింది. ఇంత సంకుచి తంగా ఆలోచిస్తుందేం? సవతి కూతురైన మానస నెంతగా అభిమానించినప్పటికీ, ఆమె కూడా సగ టు ్రీస్త్రీయే అన్న సంగతి ఆ క్షణాన అతనికి గుర్తుకు రాలేదు. "నీ బుర్ర దారి తప్పి ప్రయాణి స్తూంది. శార్వరీ! వీణని నాతో తీసుకొచ్చింది నీ స్థానంలో కూర్చోబెట్టడానికి కాదని గ్రహించవేం? నేను చెప్పేది విననైనా వినకుండా ఇంత మొండి తనమేం? ఆఁ?" చిరాగ్గా అదిలించాడు.

శార్వరి బుర్ర అడ్డంగా ఊపుతూ, "నాకన్నీ తెలుసు. క్రొత్తగా తెలుసు కోవల్సిన దేమీలేదు" అంది పెంకెగా. ఆమె హృదయం కల్లోల సాగ రంలా ఉంది. వీణ రాక ఇన్నాళ్ళూ తనదిగా భావించుతూ వచ్చిన ఈ సంసారంలో తననే పరాయిదానిగా ఎత్తి చూపిస్తున్నట్టుంది. ఆ భావం ఆమెని చీల్చి చెండాడుతోంది. తన బాధనెవరితో చెప్పుకుంటుంది? విని అర్థం చేసుకునే దిక్కెవ రు? తన కో పుట్టి నిల్లంటూ లేదు. ఉన్న అన్నగా రితో చెప్పుకున్నా సర్దుకుపొమ్మంటారు. శార్వరి ఆత్మాభిమానానికి గట్టి అఘాతం తగిలింది. ఆమె ్రీస్త్రీ హృదయం ఓవైపు నించీ ఇలా ఘోష పెడు తూంటే, మానసని గూర్చిన బెంగ మరో వైపు తూట్లు తూట్లు పొడుస్తోంది. ఇన్నాళ్ళూ దాన్ని


గృహిణుల
ఆదరాభిమానాలు అందుకొన్న
శాంత టిల్టింగ్ వెట్ గ్రైండర్



santha



ధృఢమైన మోటారుతో పని చేస్తుంది.
నిశ్శబ్దమైన చలనం, 11-12 నిమిషాలలో పిండి
తయారీ, శుభ్రపరచడం ఎంతో తేలిక,
ఆకర్షణీయమైన రంగులతో 1 లీటరు,
$1\frac{1}{2}$ లీటరు, 2 లీటర్ల సైజులలో
అన్ని పట్టణములందు లభించును.

SUVARNA / PUSHPA

కంపెనీ బ్రాంచి ఆఫీస్:
SANTHA INDUSTRIALS
2-146/3 PATAMATA
OPP. DURGAMAHAL VIJAYAWADA-6
OUR SERVICE IS PROMPT. DO NOT INSURE IT





నూతన
యవ్వనం
పొందండి!

ఇతర చికిత్సుల వలన ప్రయోజనము
పొందక విసుగు చెందినవారు సంపూర్ణ
సుఖము పొందు చున్నారు!

భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు
మహాంకాళి వీధి, సికిందరాబాదు. (GOVT REGD.)
సలహా ఫీజు 10॥ రూ. * మందుల ఛార్జీలు ప్రత్యేకం.
సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.
శాస్త్రీయమైన ఆయుర్వేద పద్ధతులతో
చికిత్స చేయబడును


స్వపరభేదం చూపకుండా పెంచింది. తల్లి పోలికలే లేకపోతే అది తన కూతురే నన్నా అంతా నమ్ముతారు. తన జీవితంలో ఇన్ని చీలికలున్నట్టు ఆ పసిదానికే తెలీదు. తెలిస్తే అదెంత బాధపడుతుంది? పరదత్తమైన తన స్థానాన్ని మళ్ళీ ఆక్రమించుకోవాలని వచ్చిన వీణ మానసని తన వైపుకి త్రిప్పుకోకుండా వదిలేస్తుందా? భర్త జీవితంలోంచీ తప్పుకుని పోవడానికి కూడా సిద్ధపడిన శార్వరి మానస విషయంలో మాత్రం రాజీపడలేక పోతోంది.

ఒక తులాదండం. రెండు పళ్ళేలలోనూ ఒక వైపు శార్వరి. మరోవైపు వీణ. సూచిక మానస. అది తన వైపే మొగ్గు చూపించాలని తల్లడిల్లిపోతోంది శార్వరి. ఈ విషయంలో తన ఓటమిని ఊహించలేక పోతోంది.

"శార్వరీ! ప్లీజ్! ఈ ఒక్కసారీ నా మాటలు కూడా విను." ఆమె చుబుకం పుచ్చుకుని బ్రతిమాలుతూ అన్నాడు. తను అనాలోచితంగా చేసిన పనికి ఆమె ఎలా బాధపడుతోందో చూసిన అతనికి తల తిరిగిపోతోంది. అందులో ఆమె తప్పులేదు. ఇలాంటి తుఫాను తెచ్చి పెట్టే ముందు ఆమెని కూడా సంప్రతించి ఉండాల్సింది. ఇదివరకటి చిరాకు, కోపం పోయి, అతని మనస్సులో శార్వరి పట్ల జాలి చోటు చేసుకుంది.

శార్వరి దగ్గర్నుంచీ ఎలాంటి ప్రతిఘటనా రాకపోయేసరికి, గొంతు సవరించుకుని చిన్నగా మొదలుపెట్టాడు. "వీణ నా మొదటి భార్య అన్న విషయం మర్చిపోయి చాలా ఏళ్ళైంది. శార్వరీ! అయితే ఓ విషయం- మాఇద్దరి మధ్యనా ఉన్నది వివాహబంధ మొక్కటే కాదు. నాన్నగారు, మామయ్య స్నేహితులు. అమ్మ, సరళ అత్తయ్య చిన్నప్పట్నుంచీ క్లాస్‌మేట్స్. మాఇద్దరి మధ్య కూడా ప్రాణ స్నేహ ముండేది. చిన్నప్పట్నుంచీ కూడా వీణలో పెద్ద చదువులు చదవాలన్న తపన బాగా ఉండేది. మొదటి నుంచీ అనుకుంటున్నదే కాబట్టి, చాలా చిన్నప్పుడే మా ఇద్దరికీ పెళ్ళి చేసేశారు. మామనస్సులు వికసిస్తున్న కొద్దీ అభిప్రాయ భేదాలు పెరగజొచ్చాయి. ఆరుసార్లు కట్టినా బి. కామ్. పూర్తి చేయలేకపోయిన నన్ను చూస్తే వీణకి చులకన భావముండేది. బి. కామ్. ఆనర్సని వెక్కిరిస్తూ ఉండేది. అలాగే తను పెద్ద చదువులు చదవాలని కలలు కంటుంటే నేను సహించలేక పోయేవాడిని. ఇద్దరి కిద్దరం అనుభవ శూన్యులమే; మొండి వాళ్ళమే. ఎవరికి వాళ్ళం తమ తమ తల్లితండ్రులకి ఏకైక సంతానమే. పెద్ద వాళ్ళు జోక్యం చేసుకునే దాకా వచ్చాయి మాపట్టుదలలు. కానీ, కథ అడ్డం తిరిగింది. వాళ్ళ జోక్యంతో సమస్య మరికాస్త జటిలమైంది. ఇక్కడ తమని బాధిస్తున్నామని తన తల్లితండ్రులతో అబద్ధం చెప్పి బయటపడింది వీణ. ఆ తర్వాత మళ్ళీ ఇదే ఈ ఇంట అడుగు పెట్టడం. సరిగ్గా ఈ గొడవల్లోనే పాప పుట్టింది. దాన్ని నేనే తెచ్చేసుకున్నాను. చదువు మీద మమకారమో, లేక స్వభావ సిద్ధమైన కాఠిన్యమో గానీ, పాప వెళ్ళిపోవడం కూడా వీణ పంతాన్ని సడలించలేక పోయింది.

ఈ గొడవలు జరిగి దాదాపు పదేళ్ళు అయింది. ఇవి తప్ప మామధ్య మరే విరోధమూ లేదు. అదీకాక జీవితాల్లో సెటిలై పోయాము. అందుకే మొన్న వైజాగ్ వెళ్ళినప్పుడు వాళ్ళింటికి వెళ్ళాను. నే నూహించని మార్పులన్నీ జరిగాయి. ఇక్కణ్ణుంచీ వీణ వెళ్ళిపోయిన మరుసటి ఏడాదే అత్తయ్య, మామయ్య ఏక్సిడెంట్‌లో చనిపోయారట. ఏదో ఆశ్రమంలో చేరి, తన కోరికలన్నీ తీర్చుకుంది వీణ. తనున్న పదేళ్ళలోనూ ఆశ్రమంలో చాలా మార్పులు వచ్చాయి. అవి నచ్చక మళ్ళీ తన ఇంటికి వచ్చేసి ఒంటరిగా గడపడం మొదలు పెట్టింది. ఒంటరితనం తన మానసికారోగ్యం మీద దెబ్బతీసింది. చూస్తూ వదిలెయ్యలేకపోయాను..." ఇంతదాకా చెప్పి ఆగాడు వినోద్. అతని వదనం వివర్ణమైంది. శార్వరి లేదక్కడ! తను గతాన్ని త్రవ్వుకుంటుంటే, ఆమె అక్కణ్ణుంచి జారుకుంది. బరువుగా నిట్టూర్చాడు. మిగిలిందొక్కటే ఆశ- ఆవేశం తగ్గాకైనా ఆమె అర్థం చేసుకుంటుందని.




** ** **

ఇంటి ముందున్న ఖాళీ జాగాలో పిల్లలంతా గోల గోలగా ఆడుకుంటున్నారు. సాయంత్రమైందంటే ఎక్కడ లేని పిల్లలూ వచ్చి వినోద్ వాళ్ళింటి ముందు చేరుతారు. ఎప్పుడో పాతకాలం నాటి ఇల్లు కావడంతో బోలెడంత ఖాళీ జాగా ఉంది. కిరణ్, విజయ్‌లైతే సరేసరి. ఒకటే గంతులు, అరుపులు, అల్లరీను. మానస మాత్రం వీళ్ళెవరితోనూ కలవకుండా ఓ వారగా కూర్చుని గోలుసుకున్న, పులిగోరుని మునిపంట కొరుకుతూ ఆలోచనలో పడింది. ఆ పిల్ల నలా చూసి విజయ్ పరిగెత్తు కొచ్చాడు, "మనక్కా, నువ్వాడడం లేదేమీ?" అని ప్రశ్నిస్తూ. వాడి వెనకే కిరణ్ కూడా వచ్చేశాడు.

"ఆంటీ ఎప్పు డెళ్ళిపోతుందటరా?" ఆలోచనలోంచి తేరుకుని తమ్ముళ్ళను ప్రశ్నించింది. అప్పటికే ఆమె కళ్ళలో నీళ్ళు నిండాయి.

"అస్సలుకే వెళ్ళదని డాడీ చెప్పారుగా?" బిక్కమొహం వేసుకుని విజయ్ చెప్పాడు. మానస కళ్ళలో నీళ్ళు చూడగానే వాడికి ఆటల మీద ఆసక్తే పోయింది. తనూ ఆమె ప్రక్కనే చితికిలబడ్డాడు.

"మమ్మీకి ఆంటీ రావడం అస్సలిష్టం లేదు." రాత్రి జరిగిన సంఘటన గుర్తు తెచ్చుకుంటూ దిగులుగా అంది మానస. రోజూ రాత్రి ఏదో సమయానికి లేచి మంచినీళ్ళు త్రాగడం మానస కలవాటు. రాత్రి కూడా అలాగే మెలకువ వచ్చింది. దిండులో ముఖం దాచుకుని నిశ్శబ్దంగా ఏడుస్తున్న శార్వరిని చూడగానే ఆ పిల్ల బిక్కచచ్చిపోయింది. దాహం మాటకూడా మర్చిపోయి అలాగే పడుకుండిపోయింది. తామేడిస్తే ఓదార్చి లాలించే తల్లి ఏడవడం ఆ పిల్లకి దిగ్భ్రాంతి కలిగించింది. అందునా శార్వరి ఏ విషయంలోనూ ఎవరితోనూ ఘర్షణపడే వ్యక్తి కాదేమో! ఖేదపడాల్సిన అవసరం ఆమె కెప్పుడూ రాలేదు. అందుకే ఆ దృశ్యం మానస మనస్సు మీద గట్టి ముద్ర వేసింది.

"ఔను. ఆంటీ వచ్చినప్పట్నుంచీ మమ్మీ ఏడుస్తూంది." విజయ్ గొంతు తగ్గించి రహస్యం చెబుతున్నట్టుగా అన్నాడు.

"చాలాసార్లు ఏడ్చిందన్న మాట!" మానస కనురెప్పలు టపటప లాడించింది.

"వెళ్ళిపొమ్మని ఆంటీకే చెప్పేద్దాం." కిరణ్ కోపంగా అన్నాడు. తనకెంతో ప్రీతిపాత్రమైన మమ్మీని, ఎప్పుడూ, ఎందుకూ అల్లరిగానీ, ఏడవడంగానీ చెయ్యని మమ్మీని 'అచ్చంగా' ఏడిపిస్తున్న వీణపట్ల వాడికి బాగా కోపమొచ్చింది. వాడికి రెండు రకాల ఏడుపులు తెలుసు. పంతం సాధించడంకోసం గంటల తరబడి ఏడవడం మొదటిది. అమ్మో, నాన్నో రెండు దెబ్బలు వేసినప్పుడో, పడి దెబ్బలు తగిలించుకుని ఆ నొప్పికో ఏడవడం మరొకటి. కళ్ళమ్మట నీళ్ళొచ్చేలా ఏడవడం 'అచ్చమైన' ఏడుపు వాడి దృష్టిలో.

"ఆంటీ డాడీతో చెప్తుంది. అప్పుడు డాడీ మనల్ని దెబ్బలు కొడతారు. ఇంటి కొచ్చినవాళ్ళని 'గెస్ట్' అంటారట. వాళ్ళని వెళ్ళిపొమ్మనకూడదట." తమ్ముడి ఆలోచనని కొట్టిపారేశాడు విజయ్.

పిల్లలు ముగ్గురూ మళ్ళీ ఆలోచనలో పడ్డారు. విజయ్ బుర్రలో ఓ ఆలోచన మెదిలింది. "పోనీ, దేవుడి దగ్గరికి పంపించేస్తే?"

"అంటే ఏమిటి?" కిరణ్ కుతూహలంగా అడిగాడు.

"మన మమ్మ వెళ్ళిపోలేదూ- అక్కడికి? అక్కడికెళ్ళినవాళ్ళింక తిరిగి రారట." సమాధానం మానస

నుంచి వచ్చింది. రెండునెలల క్రితం చనిపోయిన రాజేశ్వరమ్మ జ్ఞాపకం రాగానే వాళ్ళ వదనాలు చిన్నబోయాయి. కిరణ్ చొక్కా అంచుతో కళ్ళు తుడుచుకుని, "మమ్మీ మరింక రానేరాదా?" అని ప్రశ్నించాడు రుద్ధ స్వరంతో.

"మనం మమ్మీని వెళ్ళిపొమ్మనలేదు కదా, మనక్కా? మరి ఎందు కెళ్ళిపోయింది?" విజయ్ అడిగాడు. ఈ ప్రశ్నకి మానస దగ్గిర సమాధానం లేదు. కానీ విజయ్ చెప్పిన ఆలోచన బాగా నచ్చింది. ఎవ్వరికీ తెలియకుండా వీణని పంపించెయ్యాలంటే అదొక్కటే మార్గం. కానీ, అప్పుడు మాత్రం డాడీతో చెప్పదా? ఆ సందేహాన్ని తమ్ముళ్ళిద్దరికీ చెప్పింది.

"ఇంక మళ్ళీ రాదుగా! మమ్మీ కోసం తలా రెండు దెబ్బలూ తినేద్దాం." విజయ్ సర్ది చెప్పాడు.

"మరి దేవుడి దగ్గిర కెలా వెళ్ళాలి? మన మమ్మీ బస్సులోనూ, రైల్లోనూ వెళ్ళలేదుగా?" తన సందేహాన్ని వ్యక్తపరిచాడు విజయ్.

"నాకు తెలుసులే. విషం తింటే కూడా దేవుడి దగ్గర కెళ్ళిపోతారట." మానస చెప్పింది.

"విష మంటే ఏమిటి?" కిరణ్ కుతూహలం.

"నాన్న పొలానికని తీసుకొచ్చే మందులన్నిటి మీదా 'పాయిజన్' అని వ్రాసి ఉంటుంది. అలా వ్రాసి ఉంటే విషమట. నాన్నే చెప్పారు." మానస చెప్పింది.

పిల్ల లందరికీ ఈ ఆలోచన బాగా నచ్చింది.

కేవలం కళ్ళ లోంచి కారే కన్నీళ్ళే దుఃఖానికి చిహ్నా మనుకునే అమాయకులు వీళ్ళు. కడుపులో కుళ్ళున్నా కళ్ళ లోంచి నీళ్ళు తెప్పించవచ్చని తెలియనివాళ్ళు. గుండెలో నిక్షిప్తమైన వ్యథని కన్నీటి రూపాన వ్యక్తపరిస్తే గానీ అర్థం చేసుకోలేనివాళ్ళు. ఆదరించి దగ్గరికి తీసే కటికవాడినైనా నమ్మేసేంతటి అమాయకపు పసి ప్రాణులు.

** ** **

"మమ్మీ! ఆంటీకి పాలు నేను తీసుకెళ్ళి ఇస్తాను." వంటింటి గుమ్మం దగ్గిర నిలబడి సంకోచంగా అడుగుతున్న మానసని చూడగానే శార్వరి భృకుటి ముడిపడింది. అప్పుడే తనమీద దాడి ప్రారంభ మైందన్న మాట! మరేమీ మాట్లాడకుండా పాల గ్లాసు టక్కుమని డైనింగ్ టేబుల్‌మీద పెట్టేసి, విసురుగా మరో పనిలోకి వెళ్ళిపోయింది. తల్లికి కోపమొచ్చిందని గ్రహించిన మానస వదనం చిన్నబోయింది. కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి. పరికిణీ అంచుతో తుడుచుకుని, వెళ్ళి నెమ్మదిగా గ్లాసు తీసుకోబోయింది.

ఇదంతా శార్వరి ఓరకంట గమనిస్తూనే ఉంది. తండ్రి బలవంతంమీద వచ్చి ఉంటుంది. ఇలా అనుకోగానే ఆమె మనస్సు తేలికైంది. "గ్లాసు వేడిగా ఉంది. జాగ్రత్తగా తీసుకెళ్ళమ్మా!" ఆదుర్దాగా అంది.

మానస అప్పటికే పిల్లిలా జారుకుని వెళ్ళి వీణ గది ముందు నిలబడింది. న్యూస్‌పేపర్ చదువుతూంది వీణ. అలికిడికి తలెత్తి చూసింది.

"ఆంటీ, పాలు తెచ్చాను. దబ్బుని తాగెయ్." అయిష్టంగా అంది మానస. ఆ సంబోధనకి వీణ దెబ్బతింది. అంతలోనే సర్దుకుంది. వచ్చిన క్రొత్త లోకంటే నయం కదూ! అసలు తన ఛాయలకే వచ్చేది కాదు. పులినో, సింహాన్నో చూసినట్టు తప్పుకు పారిపోయేది. దాని పదేళ్ళ వయస్సులోనూ అసలు తనని చూసిందెప్పుడు? ఇప్పుడు హఠాత్తుగా రంగప్రవేశం చేస్తే అది తనని తల్లిగా స్వీకరిస్తుందా? ఇలాంటి వాటికి కాలమే మందు. ఇంకొన్నాళ్ళు పోతే అదే చేరువౌతుంది. అయినా తనంత మూర్ఖురాలు మరెవరైనా ఉంటారా? ఇంత అందమైన పాపని వదిలేసి వెళ్ళిపోయింది. ఎన్ని డిగ్రీలైనా ఇలాంటి పిల్ల కోసం పణం పెట్టచ్చు. కనీసం ఇప్పటికైనా తనకి గ్రహింపుకొచ్చింది.

"రామ్మా లోపలికి." ఆప్యాయంగా పిలిచింది.

"ఉహుఁ. నేను స్కూలు కెళ్ళిపోవాలి." బెదురుకళ్ళతో వీణని పరికిస్తూ అంది మానస.

"లోపలికి రాకపోతే నేను తాగను." వీణ పెంకెతనం చేసింది. ఈ ఒక్క రోజేగా అనుకుందో ఏమో, మానస ఆమె దగ్గరగా వెళ్ళి పాల గ్లాసు అందించింది. వీణ గ్లాసు అందుకుని గటగట తాగేసింది. కొంచెం విరుగు చూపిస్తున్నా, ఏదో మందు వాసనొస్తున్నా లక్ష్య పెట్టలేదు, మానస చిన్ని హృదయం దెబ్బ తింటుందని. తాగేసి గ్లాసు టేబుల్ మీద పెడుతూ, ఓ రెండు తలలు తన గదిలోకి తొంగి చూడ్డం గమనించింది.

శార్వరి పిల్లలు కాబోలు అనుకుంటూ, "రండేయ్ లోపలికి" అని పిలిచింది. వచ్చి వారం రోజులైనా, ఆమె కింకా ఎవ్వరూ తెలీదు. రోజంతా శార్వరి, వినోద్‌ల కీచులాటలు, పని, స్కూలు- ఈ రొటీన్‌లో అసలు వీణకి బయటి కొచ్చి వాళ్ళతో కలిసే అవకాశమే రాలేదు. 'ఉనికి కోసం పోరాటం' అనుకుంది శార్వరి గురించి. వాళ్ళిద్దరి మధ్యా కలతల్ని సృష్టించడం ఆమె కిష్టం లేదు. కానీ, ఆమె కక్కడున్న ప్రలోభం... మానస.

లోపలికి రాకుండా తలలు రెండూ తుర్రుమన్నాయి. వీణ నవ్వుకుంది. చెయ్యి పట్టి మానసని తన పక్కన కూర్చోబెట్టుకుంది. "నీ కెవరంటే ఇష్టం, మనూ? మమ్మీయా? డాడీయా?" మృదువుగా ఆ పిల్ల చేతి వేళ్ళు సర్దుతూ అడిగింది. తన చిన్నప్పుడు అందరూ తన నీ ప్రశ్న వేసేవారు. ఎవరి పేరు చెప్పినా రెండో వాళ్ళకి కోప మొచ్చేది. ఇద్దరి పేర్లూ చెబితే వాళ్ళూరుకునేవారు కాదు.

మానస చప్పున అంది- "మామమ్మీయే ఇష్టం. ఎంతో మంచిది. ఎంతో బాగుంటుంది. బోలెడు చదువుకుంది."

వీణ నవ్వుకుంది. "డాడీయో మరి?"

"డాడీ అంటే ఎప్పుడూ ఇష్టమే గానీ, అప్పుడప్పుడు కోప మొస్తుంది. మమ్మల్ని అల్లరి చేస్తే దెబ్బలు కొడతారు." మానస దగ్గిర ఈ సమాధానాలు రెడీగా ఉంటాయి.

"మనూ, ఏం చేస్తున్నావమ్మా? స్కూల్ టైమవుతోంది." లోపల్నుంచీ శార్వరి పిలవడంతో చెయ్యి విడిపించుకుని పరిగెత్తింది.

పిల్లల్ని స్కూలుకి పంపించి తనుకూడా తయారై వీణ దగ్గర కొచ్చింది శార్వరి. "మీ కేమైనా కావాలంటే వారి కొట్టుకేనా, నాకు స్కూలు కేనా కబురు పంపండి. రంగ డింట్లోనే ఉంటాడు" అంది ముక్తసరిగా.

వీణ తలూపింది. శార్వరి వెళ్ళిపోయిన అయిదు నిమిషాలకి సన్నగా కడుపులో పోటు మొదలైంది. అది క్రమంగా ఉద్ధృతం కాజొచ్చింది. వెంటనే పెద్ద వాంతైంది. అంతా రక్తమే!

** ** **

"బాబుగారూ! వీణమ్మగారు రక్తం కక్కుకుని చచ్చిపోయారు." రంగడు వగర్చుతూ తెచ్చిన కబురు విని స్థాణువయ్యాడు వినోద్. కొట్టు మూయించనేనా మూయించకుండా ఇంటి కెళ్ళాడు.

అతడు వెళ్ళేసరికి నిజంగా చచ్చిపోలేదు వీణ. కొనప్రాణంతో కొట్టుకుంటూంది. ఆమె నలా చూడగానే వినోద్‌కి దుఃఖం పొర్లుకొచ్చింది. పొద్దుటిదాకా ఆరోగ్యంతో అలరారిన మనిషి ఇంత హఠాత్తుగా ఇలా కావడమేమిటి? లోలోపల అనారోగ్యమేమైనా ఉందా? తనకి చెప్పకుండా దాచిందా? డాక్టర్‌కి ఫోన్ చేసి వచ్చి వీణ పక్కన కూర్చున్నాడు. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తోంది వీణ.

"వీణా!" ఆమెని ఒడిలోకి తీసుకుంటూ ఆర్ద్రంగా పిలిచాడు. ఆమె అతని ఆర్తిని అర్థం చేసుకునే స్థితిలో లేదు. బలహీనంగా చెయ్యెత్తి టేబుల్ కేసి చూపిస్తోంది. "ఆ... గ్లాసు...కడిగెయ్..." అతి కష్టంమీద వెలువడ్డా యా మాటలు.

వినోద్ అటు చూశాడు. వెండి గ్లాసు— పొద్దున్న వీణకి మానస పాలు తీసుకొచ్చిన గ్లాసు. నల్లబడిపోయింది. అతని కేమీ అర్థం కావటం లేదు. వీణ అస్పష్టంగా మళ్ళీ చెప్పింది— "అది... తీసెయ్."

అది తీసేదాకా ఆమె అశాంతి తీరదని గ్రహించి వినోద్ దాన్ని తీసి లోపల పెట్టి వచ్చాడు. అతనొచ్చేసరికి డాక్టర్ రావడం, వీణ అంతిమశ్వాస తీయడంకూడా పూర్తయ్యాయి.

"అయామ్ సారీ, మిస్టర్ వినోద్! విషప్రయోగమని అనుమానంగా ఉంది. పోస్టుమార్టమ్ చెయ్యాలి. పోలీస్ రిపోర్ట్..."

డాక్టరు మాటలు పూర్తి కాకుండానే మతి పోయినట్లైంది వినోద్‌కి. తనింట్లో విషప్రయోగం జరిగింది! ఎలా? హత్యా? ఆత్మహత్యా? వీణకి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసర మేమిటి? ఆమెని హత్య చేయాల్సిన అవసర మెవరికుంది? అంతకి తెగించిన దెవరు? అతని ఆలోచనలు క్రమంగా రూపం దాల్చుకో సాగాయి. శార్వరిమీద ఏవగింపు కలిగిం దతనికి.

** ** **

చేతులకు బేడీలతో తన ఎదురుగా నిలబడ్డ శార్వరిని చూస్తుంటే మానసకి ఏడు పాగింది కాదు. "మమ్మీ! మమ్మీ!" అంటూ ఆమెని వాటేసుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఏడవకూడదమ్మా! బాగా చదువుకుంటావు కదూ? తమ్ముళ్ళని నువ్వే ఊర్కోబెట్టాలి." శార్వరి ఓదార్పుగా అంది. ఆ పిల్ల నోట్లోంచి ఓ సత్యం బయటికి రాకుండా ఉండాలని చాలా ప్రయాస పడుతోం దామె.

"మమ్మీ, మమ్మీ! మేమే ఆంటీని దేవుడి దగ్గరికి పంపేశాం. నిన్నెందుకు పోలీసులు తీసుకుపోతున్నారు?" తల్లిని పట్టుకుని ఏడుస్తూ కిరణ్ అడిగాడు. వాడికి మాటలు స్పష్టంగా ఉచ్చరించడం రాదు. వాడి ముద్దు మాటలు ఇంట్లో వాళ్ళకి తప్ప మరెవ్వరికీ అర్థం కావు. అయినా శార్వరి గుండె దడదడలాడింది.

ఎటో చూస్తూ నిలబడ్డ వినోద్ కొడుకు మాటలు విని చివ్వున తల తిప్పాడు. నీళ్ళు నిండిన కళ్ళతో శార్వరి మూగగా అతన్నేదో అర్థించింది.

"శార్వరీ!" భారంగా వచ్చా యతని మాటలు.

"ఉంటానండీ!"

భారంగా నడుస్తూ వెళ్ళి పోలీస్ వ్యాన్‌లో కూర్చుంది శార్వరి. ఆమె జీవితంలో వచ్చిన కలతని తొలగించాలని తాము చేసిన పని ఆమె జీవితాన్నే ధ్వంసం చేసిందని తెలీని చిన్నారి న్యాయ మూర్తులు ముగ్గురూ తండ్రి అక్కున చేరి బావురుమన్నారు. ఆమె ఔన్నత్యాన్ని గుర్తించలేని వినోద్ తన సంకుచితత్వానికి తల వంచుకున్నాడు. ★